# డా. బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి : అంబేద్కర్ విగ్రహానికి బీసీ జేఏసీ నాయకుల నివాళులు



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని, ఆసిఫాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునార్ రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం సమాజ అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, బీసీ జేఏసీ నాయకులు వైరాగడే మారుతీ పటేల్, నాగోశే శంకర్, పొన్నాల నారాయణ, పురుషోత్తం బాలేష్, లోబడే లాహుకుమార్, బొట్టుపల్లి ప్రశాంత్, సిరికొండ సాయి కృష్ణ, రవికాంత్, శెండే నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.




ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 07-12-2025 | పేజీలు: 16


# సిబ్బందితో సరి సమానంగా వి ధులు నిర్వర్తించే వ్యవస్థ హొ మ్ గార్డ్ వ్యవస్థ

- జిల్లా హెూంగార్డు సిబ్బంది 63వ హెూంగార్డు రైజింగ్ డే శుభాకాంక్షలు
- ఘనం గా హెూంగార్డు రైజింగ్ డే వేడుక లు
- మూడు ప్లాట్నోన్ల తో హెూంగార్డు రైసింగ్ డే పరేడ్ నిర్వహించిన జిల్లా హెూంగార్డు బృందం
- జిల్లాలో మొట్టమొదటిసారిగా హెూంగార్డులకు "ఆరోగ్య భద్ర త" కార్డుల కేటాయింపు
- ఈ సంవత్సరం దినసరి వేత నం 920 నుండి 1000 కి పెంచి న ప్రభుత్వం
- నూతనంగా హెూంగార్డు సిబ్బం ది కి ఐదు లక్షల ప్రమాద బీ మా
- సిబ్బంది ఆరోగ్య భీమా, పదవీ విరమణ భీమా, మ్యూచువల్ ఫండ్స్ చేయడం ఉత్తమం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




6లో



10లో

# సర్పంచ్ ఎన్నికలకు పోటాపోటీ

- సగటున ఒక్కో స్థానంలో ఆరుగురి పోటీ
- ముగిసిన మొదటి విడత నామినేషన్ల ఉపసంహరణ

జిల్లాలో సర్పంచ్ ఎన్నికలకు పోటాపోటీ నెలకొంది. గత నెల 25న పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ మరునాడు నుంచే ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. జిల్లాలో మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ జారీ చేసింది. దీంతో గత నెల 27 నుంచి 29 వరకు మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ కొనసాగింది. మొదటి విడతలో భాగంగా మంచిర్యాల నియోజకవర్గంలోని హాజీపూర్, లక్సెట్టిపేట, దండేపల్లితో పాటు ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలాల్లో నామినేషన్ ప్రక్రియ పూర్తయింది. అలాగే రెండో విడతలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి, తాండూర్, నెన్నెల, భీమిని, వేమనపల్లి, కన్నెపల్లి, కాసిపేట మండలాల్లో ఈనెల రెండో తేదీతో నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది. మూడో విడతలో చెన్నూర్ నియోజకవర్గంలోని చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్, మందమర్రి మండలాల్లో బుధవారం నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 5వ తేదీతో నామినేషన్ల పర్వం ముగియనుంది. మొదటి విడత ఎన్నికలు ఈనెల 11న, రెండో విడతలో 14వ తేదీన, మూడో విడతకు సంబంధించి 17వ తేదీన పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు.

# భక్తి సందేశం - ప్రజా జ్యోతి స్పెషల్

**గోదానం చేస్తే మంచిదంటారు.. ఎందువల్ల?**




**మామడ డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి):** అన్ని దానాల్లో గోదానం విశిష్టమైనదిగా ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయి. గోదాన ప్రాధాన్యాన్ని తెలుసుకునేందుకు ధర్మరాజు అంపశయ్యపై వున్న భీష్ముని దగ్గరకు వెళ్లాడు. గోదాన విశిష్టతను తెలపమని కోరడంతో గాంగేయుడు ఒక పురాణ వృత్తాంతాన్ని వివరించాడు. దీని ద్వారా గోదానం ఎంత గొప్పదో తెలుసుకోవచ్చు. కొన్ని యుగాలకు పూర్వం ఔద్దాలకి అనే మహర్షి వుండేవాడు. నిత్యం యజ్ఞ జపాదులు నిర్వహించేవాడు. ఒకనాడు తన కుమారుడైన నాచికేతుడిని పిలిచి నద్ తీరంలో వున్న సమిధలు, దర్భలను తీసుకురమ్మని ఆదేశించాడు. నదీ తీరానికెళ్లిన నాచికేతుడికి అవి కనిపించలేదు. నది పొంగడంతో అవి నదీ గర్భంలో కలిసిపోయాయి. తండ్రి దగ్గరకు వెళ్లి విషయాన్ని చెప్పాడు. అప్పటికే ఆకలితో వున్న మహర్షి యజ్ఞకార్యాన్ని పూర్తిచేయాలన్న నిశ్చయంతో వున్నాడు. ఇంతలో కుమారుడు ఈ విషయాన్ని వెల్లడించడంతో పట్టరాని కోపంతో నాచికేతున్ని నరకానికి వెళ్లు అని శపించాడు. తండ్రి ఆజ్ఞను పాటిస్తున్నానని నాచికేతుడు కూలిపోయాడు. వెంటనే అతని ప్రాణాలు నరకానికి వెళ్లిపోయాయి. తన తొందరపాటును తెలుసుకున్న ఔద్దాలకి ఆ రాత్రంతా రోదించాడు. సూర్యోదయ సమయానికి నాచికేతుని ప్రాణం తిరిగి వచ్చింది. పట్టరాని ఆనందంతో కుమారుడిని కౌగిలించుకున్నాడు. రాత్రి ఏయే లోకాలకు వెళ్లింది వెల్లడించమన్నాడు. నాచికేతుడు ఆత్మ నరకం చేరుకునేసరికి అక్కడ యమధర్మరాజు స్వాగతం పలికాడు. ఔద్దాలకి మహర్షి నరకానికి వెళ్లమని శాపం పెట్టాడే గానీ చనిపొమ్మని శాపం ఇవ్వలేదు కనుక నాచికేతున్ని అతిథిగా పరిగణిస్తున్నట్టు యమధర్మ రాజు చెప్పినట్టు నాచికేతుడు తెలిపాడు. అనంతరం నాచికేతుడికి అతిథి మర్యాదలు చేశాడు. తనకు పుణ్యలోకాలను చూపించమని యమధర్మరాజును కోరగా అతిథుల అభీష్టం నెరవేర్చడం తమ విధి అని యముడు పేర్కొన్నట్టు అతను తెలిపాడు. అనంతరం పుణ్యలోకాలను వీక్షించగా అందులో దివ్యతేజస్సులు కలిగిన పుణ్యపురుషులు వుండటాన్ని గమనించాడు. వారి గురించి యమధర్మరాజును ప్రశ్నించగా వారు గోదానం చేయడంతో పుణ్యలోకప్రాప్తి కలిగిందన్నాడు. శుభసమయాల్లో గోదానం చేయడం ద్వారా పుణ్యగతులను పొందవచ్చని చెబుతూ.. మూడు రాత్రులు నేల మీద పడుకుని నీటిని తీసుకుంటూ దీక్ష చేసిన వారు గోవులను దానం చేస్తే మంచి ఫలితాలు వుంటాయని వివరించాడు. చిన్న వయస్సులో మంచి ఆరోగ్యంతో వున్న ఆవును దానం చేస్తే ఆ ఆవుపై ఎన్ని రోమాలుంటాయో అన్ని సంవత్సరాలు పుణ్యలోకాల్లో వుండే వరాన్ని పొందవచ్చని యమధర్మరాజు తెలిపినట్టు నాచికేతుడు తండ్రికి తెలిపాడు. ఈ కథ ద్వారా గోదానం ఎంత గొప్పదో తెలుసుకోవచ్చు.

## ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్,డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా మామడ మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ, ఎపిఓలు తమ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శనివారం మామడ మండల కేంద్రంలోని రైతువేదికలో ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే పిఓ, ఎపిఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. శిక్షకులు అందిస్తున్న శిక్షణ సరళిని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో పిఓల పాత్ర కీలకమని తెలిపారు. మండలాలవారిగా పీఓలకు, ఎపిఓ లకు ఎన్నికల విధులపై శిక్షణ ఇస్తున్నామని వివరించారు. పిఓ లు బాధ్యతాయుతంగా తమ విధులు పూర్తిచేయాలన్నారు. పీఓలకు ఎన్నికల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. అధికారులకు సమయపాలన, క్రమశిక్షణ అత్యంత కీలకమని చెప్పారు. ఎన్నికల విధులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో, ఖచ్చితత్వంతో నిర్వర్తించాలని వివరించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి అధికారులకు అప్పజెప్పిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి, ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్నా పైఅధికారులను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులపై పీఓలకు పలు ప్రశ్నలు అడిగారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు అధికారులు జవాబులు ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలోపరామర్శ

**ఖానాపూర్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండల సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కరం శ్రీనివాస్ సతీమణి నిర్మల్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో కిడ్నీ స్టోన్స్ చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న ఖానాపూర్ టీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బుక్య జాన్సన్ నాయక్ శనివారం ఆసుపత్రి వెళ్లి పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు జాన్సన్ నాయక్ వంట మండల పార్టీ అధ్యక్షులు రాజ గంగన్న కుక్కల ప్రదీప్ సంద రాకేష్ తదితరులు పాల్గొన్నారు





## సర్పంచ్ అభ్యర్థులు డబ్బులు ఖర్చు చేసి అప్పులపాలు కావద్దు

**కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి**

**గ్రామాల్లో ప్రచారం చేయాలి**

**బిజెపి జిల్లా అధ్యక్షులుకి రితేష్ రాథోడ్ పిలుపు**

**ఖానాపూర్ అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి ):** గ్రామపంచాయతీలకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల్లో డబ్బులు వృధాగా ఖర్చు చేసి అప్పులపాలు కావద్దని బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ శనివారం ఖానాపూర్ లో జరిగిన బిజెపి క్యాడర్ సమావేశంలో అన్నారు కేంద్ర నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అధిక శాతం నిధులు పంచాయతీలు అభివృద్ధికి కేంద్ర నరేంద్ర మోడీ ప్రధాని ప్రభుత్వం ద్వారా వస్తున్న విషయాన్ని తెలియజెప్పాలని గ్రామీణ రోడ్లు, పిఎం కిసాన్ నిధులు, మరుగుదొడ్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం, వీధి దీపాలు, స్మశాన వాటికలు ఇతర అభివృద్ధి పనులు, కేంద్రం నిధులతోనే కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలను చైతన్య పరచాలని ఆయన బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లా రవీందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,జిల్లా కార్యదర్శి మాదిరే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్,పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేని రమేష్, సీనియర్ నాయకులు పోల్సాని అనిల్ రావు నారాయణ,అజయ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.


## ఖానాపూర్ లో అంబేద్కర్ కు నివాళులర్పించిన జిల్లా బిజెపి అధ్యక్షులు రతీష్ రాథోడ్



**ఖానాపూర్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ) :** బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రితిష్ రాథోడ్ శనివారం ఖానాపూర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అంబేద్కర్ ఆశయాలను యువత కొనసాగించాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# అందరికీ ఆదర్శం ఈ ఆదివాసి గ్రామ పంచాయతీ రాయిగూడ








**కొత్త గ్రామ పంచాయతీ అయి నా పంచాయతీ ఎన్నికలకు దూరం**

**సిరికొండ, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని రాయి గూడ గ్రామ పంచాయతీ అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. ఈ ఆ దివాసి గ్రామ పంచాయతీలో అందరూ ఆదివాసి గిరిజనులే నివశిస్తున్నారు. ఈ గ్రామ పం చాయతీలో దాదాపు మూడు వందలకు పైగా ఓటర్లు ఉన్నా రు. చిన్న గ్రామ పంచాయతీ, అందులో ఆదివాసి గిరిజనులు నివసించే గ్రామం అయినప్పటి కీ అన్నింటికీ ఆదర్శంగా నిలు స్తుంది. నూతన గ్రామ పంచా యతీల ఏర్పాటు ప్రక్రియలో భాగంగా ప్రతీ గూడెంలను, తం డాలను గతంలో కేసీఆర్ ప్రభు త్వం గ్రామపంచాయతీ లుగా ఏర్పాటు చేసిందని, ఇవి గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు అ యినప్పటి నుంచి ఆపంచాయ తీ మొదటి నుంచే ఆద ర్శం గా నిలుస్తోంది. మండలంలోనే తన ప్రత్యేకతను చాటు కుం టుంపది.ఎన్నికలు వద్దంటూ ఏకగ్రీవమే ముద్దు అంటూ గ తంలో కూడా గ్రామస్తులు అం తా ఏకమై సమిష్టిగా సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులను ఎన్నుకున్నారు. ఐదేళ్లు పూర్త యి మరోసారి ఎన్నికలకు వెళ్తు న్నా ఈ గ్రామపంచాయతీ ఈ సారి కూడా ఏకగ్రీవానికే ప్రాధా న్యతను ఇచ్చింది. ఎన్నికలు వద్దంటూ ఏక గ్రీవమే ముద్దు అంటూ మరోసారి ముందు కెళ్లింది. ఆదివాసి గిరిజను లం తా ఏకమై, ఒకే తాటిపైకి వచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచే వి ధంగా మరోసారి గ్రామపంచా యతీ పాలక వర్గాన్ని ఏక గ్రీ వంగా ఎన్నుకున్నారు. ఆరుగు రు వార్డు మెంబర్లతో పాటు ఒ క ఉప సర్పంచ్, సర్పంచ్ ను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకొని ఇతర గ్రామాలకు ఆదర్శంగా చూపారు. ఈ గ్రామపంచా య తీని ఆసరాగా చేసుకుని ఇదే మండలంలో మరికొన్ని గ్రామ పంచాయతీలు కూడా ఏకగ్రీ వంగా ముందుకు వచ్చాయి. ఈ మండలంలో దాదాపు 7 గ్రా మపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఆయా గ్రా మాలకు చెందిన ఆదివాసి గిరిజనులంతా ఒకే తాటి పైకి వచ్చి ఎలాంటి షరతులు లే కుండా, ఎలాంటి ప్రలోభాలు లేకుండా అభివృద్ధి చేస్తే చాలు అంటూ గ్రామస్తులంతా ముక్త కంఠంతో మంచి యువకుడిని, విద్యావంతుణ్ణి ఏకగ్రీవంగా స ర్పంచుగా ఎన్నుకొని మిగతా వార్డ్ మెంబర్లను సమర్థులైన వారిని ఎన్నుకున్నారు. ఇందు లో నుండి మంచి సమర్థత కలి గిన యువకుడిని ఉపసర్పంచ్ గా ఎన్నుకున్నారు. రాయి గూ డ ఆదివాసి గిరిజన గ్రామ పం చాయతీ మండలంలో ఆద ర్శంగా నిలిచింది. ఎన్నికల్లోనే ఆదర్శంగా నిలవడంతో అభి వృద్ధిలో కూడా ఆదర్శంగా ని లుస్తుందని గ్రామస్తులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. నూ తన పాల కవర్గం పై ఎన్నో ఆశ లు పెట్టుకొని ముక్తకంఠంతో పాలక వర్గాన్ని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. ఈ గ్రామ పంచా యతీని ఆదర్శంగా చేసుకొని మండలంలోని రిమ్మ, నేరడి గొండ (జి) కుంటగూడ, కన్నా పూర్, జెండాగూడా, నారాయ ణపూర్, గ్రామ పంచాయతీల ఆదివాసి గిరిజనులు కూడా తమ గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవంగా పాలకవర్గాలను ఎ న్నుకున్నా రు. సిరికొండ మండ లంలో మొత్తం ఏడు గ్రామ పం చాయతీలో ఏకగ్రీవంగా ఎన్నిక య్యాయి. వార్డు మెంబర్లతో పాటు ఉప సర్పంచులను కూ డా ఏక గ్రీవంగా ఎన్నుకొని ఆద ర్శంగా నిలుస్తున్నారు. మొదట ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి అ వకాశం ఇవ్వకుండా కొత్త వారి కి అవకాశం ఇవ్వాలన్న సద స్సు సదుద్దేశంతో ఈసారి కొత్త వారిని పాలక వర్గానికి పరిచ యం చేశారు. రాయి గూడ గ్రా మ పంచాయతీకి రెండవ సారి పాలక వర్గం సభ్యులు సర్పంచ్ గా పెందూర్ లక్ష్మణ రావును, ఉప సర్పంచ్ గా రెండవ వార్డు సభ్యులు జుగ్నక్ లచ్చు, ఒకట వ వార్డు సభ్యునిగా సిడాం మ దన్, మూడవ వార్డుకు సిడాం రేణుకాబాయి. నాల్గవ వార్డు సిడాం లక్ష్మిబాయి, ఐదవ వా ర్డు పంద్రం దేవుబాయి, ఆరవ వార్డు నుంచి పంద్రం మంజుల ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

# సాయి ఈశ్వర్ ది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్యనే

**కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని బీసీలు గమనించాలి**

**బీజేపీ శాసనసభ పక్ష ఉపనేత పాయల్ శంకర్**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాదనే బెంగతో ప్రాణా లర్పించిన సాయి ఈశ్వర్ ది ఆ త్మహత్య కాదని, ముమ్మాటికి అది ప్రభుత్వ హత్యే నేనని బి జెపి శాసనసభాపక్ష ఉప నేత పాయల్ శంకర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ పేరు తో చేస్తున్న మోసాన్ని రాష్ట్రం లోని బీసీ లందరూ గమనించా లని ఆయన పేర్కొన్నారు. ఆది లాబాద్ లోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ ప్రత్యేక తెలంగాణ రా ష్ట్రం కోసం గతంలో కేంద్రంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం ఊగిస లాడిన మాదిరిగానే బీసీల రిజ ర్వేషన్ ల విషయంలో సైతం రాష్ట్ర ప్రభుత్వం అదే తీరు అ వలంబిస్తుందని మండి పడ్డా రు. 42 శాతం రిజర్వేషన్ల పేరు తో బీసీలను ఆశల పల్లకిలో ప్ర భుత్వం నాటకాలు ఆడిందని మండిపడ్డారు. 42 శాతం రిజ ర్వేషన్ లు ఇవ్వకపోగా, ఉన్న రిజర్వేషన్లు తగ్గించి పంచాయ తీ ఎన్నికలు నిర్వహించడం బీసీలను మోసం చేయడ మేనని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజ ర్వేషన్లు అమలు చేయకపోతే రాష్ట్రంలో మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతోం దన్నారు. ఆనాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంతో బీసీ లు పోరాటాలు, త్యాగాలలో ముందుండి ఎంతోమంది ఆత్మబలిదానాలు చేశారని గుర్తు చేశారు. మళ్ళీ ఇప్పుడు రిజర్వేషన్ ల కోసం బీసీ లు ఆత్మ బలిదానాలు చేసుకోవాలా అని ప్రశ్నించారు. ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర్ కుటుంబానికి రూ. 5 కోట్ల నష్టపరిహారం ఇచ్చి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలాన్ని ఇవ్వాలని పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ నాయకులు సుభాష్.దినేష్ మాటోలియా, లాలా మున్నా, ఘటిక క్రాంతి, రఘుపతి, జోగు రవి.భీమ్సేన్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ కేంద్రాల సందర్శన

**నిర్మల్, డిసెంబర్ 06 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా భైంసా, తానూర్, ముధోల్ మండలాల లోని గ్రామ పంచాయతీ ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఆయిషా మస్రత్ ఖానం శనివారం ఫేజ్ మండలాల్లోని నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె తానూర్ మండలంలోని జీపీ క్లస్టర్ బెల్తరోడా, భైంసా మండలంలోని జీపీ క్లస్టర్ దేగామ్, అలాగే ముధోల్ మండలంలోని జీపీ క్లస్టర్ తరోడాలో నామినేషన్ తదుపరి ప్రక్రియను సమీక్షించారు.ఈ సందర్భనలో సంబంధిత ఎంపీడీఓ లు,ఎంపీఓలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు సాధించాలి

**బి ఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్**



**ఖానాపూర్ డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి ) :** అంబేద్కర్ ఆశయాలు సాధించడానికి యువత ఆదర్శంగా నిలవాలని టిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ బుక్య జాన్సన్ నాయక్ అన్నారు శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ప్రపంచంలోనే పేరుగాంచి భారత దేశ రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ సామాజిక న్యాయం సవానోత్తం కోసం నిరంతరం పోరాడి ఆయన బడుగు బలహీన వర్గాల కోసం చూపిన బాటను మరవరాదన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజగంగన్న కొక్కుల ప్రదీప్ సుద్దాల మైపాల్ అజయ్ లతోపాటు అంబేద్కర్ సంఘ నాయకులు మేష సతీష్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతిరోజు హనుమాన్ చాలీసా పారాయణ

**మామడ డిసెంబర్ 6 ( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లాలోని నారాయణరెడ్డి మార్కెట్లో హనుమాన్ కలర్స్ ల్యాబ్ లో ప్రతిరోజు కాలనీ వ్యాపారస్తులంతా కలిసి రాత్రి 7 గంటలకు సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమం గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నారు. హనుమాన్ చాలీసా పారాయణంలో వ్యాపారస్తులు, కస్టమర్లు హనుమాన్ భక్తులు ఇలా ఎందరెందరో పాల్గొంటున్నారు. ఇదిలా ఉండగా ప్రతిరోజు ఉదయం 10:30 నిమిషాలకు జాతీయ గీతాన్ని కూడా కాలనీ వ్యాపారస్తులతో కలిసి అనిపిస్తున్నారు. ఇట్టి మంచి కార్యానికి నిర్మల్ జిల్లాకు అనునిత్యం గ్రామాల నుంచి వచ్చే ప్రజల నుంచి మంచి ప్రేరణ లభిస్తుంది. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి హనుమాన్ కలర్స్ ల్యాబ్ వారిని ప్రజలు అభినందిస్తున్నారు






## ఇందిరమ్మ కాలనీ (14 వారు) మొత్తం అభివృద్ధి దేంగా పనిచేస్తా...

**మామడ డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** పోన్నల్ గ్రామంలో గల 14 వ వార్డు అభ్యర్థిగా నిమ్మతోట లహరి గంగారెడ్డి ( గౌను) గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని 14వ వార్డు మరియు ఇందిరమ్మ కాలనీ ప్రజలను కోరారు. కాలనీవాసులను ఉద్దేశించి మాట్లాడుతూ , కాలనీ వాసులతో మమేకమై, విశ్వాసంతో పనిచేస్తానని తెలిపారు. యువకులు కాలనీ ప్రజలంతా తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. తన యొక్క ఆశయం గ్రామంలో 14వ వార్డు లో అన్ని విధాలైనా సౌకర్యాలు సమకూర్చడం, సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. గెలిచిన తర్వాత కాలనీ ప్రజలందరితో కులాలకు అతీతంగా ఉంటూ తమ కుటుంబ సభ్యుని లాగా 14 వ వార్డులోని ప్రధాన సమస్యలన్నీటిని తీరుస్తానని , గౌను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

## శివనామస్మరణతో మారుమోగుతున్న కైలాస్ టేక్డి



**బోథ్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోనున్న కైలాస్ టెక్డి ఆలయంలో నర్మదేశ్వరునికి లింబాజీ మహారాజ్ ఆధ్వర్యంలో అభిషేక హారతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కుల్ని తీర్చుకున్నారు. ఈ సందర్భంగా లింభాజీ మహారాజ్ ఆ పరమశివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ఆ శివుని వేడుకున్నట్లుగా తెలిపారు. అలాగే భక్తి భావనను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవడం మూలంగా సుఖశాంతుల తో జీవించవచ్చని పేర్కొన్నారు.

## పత్తి రెడ్డిరాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సారంగాపూర్ మాజీ పద్మ వీరయ్య బీజేపీపార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిక.

**సారంగాపూర్, డిసెంబర్ 06,ప్రజా జ్యోతి:** సారంగాపూర్ మండలకేంద్రం లోని బిజెపి పార్టీ నుండి సారంగాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ సామల పద్మ వీరయ్య, వార్డ్ మెంబర్ దేవి సుధాకర్ తాజ మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారితో పాటు మరి కొంత మంది కార్యకర్తలు కూడ చేరారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరమని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లోజి నర్సయ్య, ఓల్ర్తి నారాయణ రెడ్డి, కోర్వ నవీన్ రెడ్డి,డీలర్ నారాయణ రెడ్డి, కండెల భూమన్న, దేవి ముత్యం తదితరులు ఉన్నారు.

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

- బోథ్ మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పన
- ప్రలోభాలకు ఎవరు కూడా లొంగవద్దు
- ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలి
- అందరూ కలిసిమెలిసి ఉండాలి
- గొడవలకు ఆస్కారం లేదు
- అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు
- ఓటర్లను ఎవరు కూడా బలవంతంగా ప్రలోభ పెట్టవద్దు
- ప్రజలు స్వచ్ఛందంగా ఎన్నికలలో పాల్గొనాలి
- ఏ ఇబ్బందులు ఉన్నా పోలీసులకు ఫిర్యాదు చేయాలి
- ప్రజలకు అండగా ఎల్లవేళలా పోలీసులు
- ఎన్నికల అనంతరం ర్యాలీలకు అనుమతి లేదు
- ఎన్నికలను వేలం పాట ద్వారా నిర్ణయించడం చట్టరీత్యా నేరం
- అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**బోథ్, డిసెంబర్ 6 (ప్రజా జ్యోతి):** గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శనివారం పేర్కొన్నారు. మొదటగా సోనాల,బోథ్ మండల కేంద్రాలలో పోలీస్ ల ఫ్లాగ్ మార్చ్ లలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొన్నారు. అలాగే మండలంలోని కౌటా బి, కనుగుట్ట, దన్నూరు బి గ్రామాలలో ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ధన్నూరు బి గ్రామంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. అలాగే ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వేసే సందర్భంలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, తెలిపారు. ముఖ్యంగా ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని కోరారు. మద్యం మనీ ఎవరైనా పంచినట్లయితే తమకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు ప్రజాస్వామ్యంలో తావు లేదని చెప్పారు. ఎవరైనా రౌడీయిజం బెదిరింపులు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికలలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి.జీవన్ రెడ్డి, సీఐ. గురుస్వామి, ఎస్సై.శ్రీ సాయి, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని బీఆర్ఎస్ ఓర్వలే క పోతోంది

- అందుకే అనవసర ఆరోపణలు గు ప్పిస్తోంది
- సీయం సభ గ్రాండ్ సక్సెస్
- పాలు పంచుకున్న అందరికి పార్టీ తరపున ధన్యవాదాలు
- సీయం రాకతో క్యాడర్ లో జోష్
- ఇదే ఊపుతో సర్పంచ్ ఎన్నిక ల్లో సత్తాచాటుదాం డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి




**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదే ళ్లలో చేయలేని అభివృద్ధిని సీయం రేవంత్ రెడ్డి నేతృత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండేళ్ల కాలంలోనే చేసి చూ పించిందని కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు డీసీసీబీ చై ర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాల యంలో నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో జరు గుతున్న అభివృద్ధిని చూడ లే కనే బీఆర్ఎస్ నాయకులు నో టికి పని చెప్పారని ఆయన వి మర్శించారు. ఆదిలాబాద్ లో సియం సభ సూపర్ సక్సెస్ అ య్యిందని పెద్ద సంఖ్యలో జనం స్వచ్ఛందంగా తరలి వచ్చా రన్నారు. సభాప్రాంగణమంతా జనంతో కిక్కిరిసి పోయిందని హర్షం వ్యక్తం చేస్తూ పోటెత్తిన ప్రజానీకానికి,విజయవంతానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ఆయన పార్టీ తరపున ధన్యవా దాలు తెలిపారు. ఇంత పెద్ద ఎ త్తున జన ప్రభంజనాన్ని చూసి కూడా బీఆర్ ఎస్ నాయకులు జనం పలుచగా ఉన్నట్లు మా ట్లాడుతుంటే వాళ్ల తీరు పట్ల నవ్వొస్తుందన్నారు. వాస్తవాన్ని చూసి కూడా విమర్శిస్తున్నా రంటే ఆ జనం చూసి వాళ్ల మ తి భ్రమించిందని అన్నారు. ప చ్చకామెర్ల వారికి లోకమంతా పచ్చగానే కనపడుతుందన్న ట్లుగా వారి మాటలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నా రు. ఇటీవలి జూబ్లీహిల్స్ ఎన్ని కలోనూ ప్రజల్లో ప్రభుత్వం ప ట్ల వ్యతిరేకత ఉందని బీ ఆర్ ఎస్ నాయకులు ఎన్నికను రెం డేళ్ల పాలనకు రెఫరెండంగా తీ సుకుంటారా అని విసిరిన సవా ల్ కు రేవంత్ రెడ్డి సై అని బదు లిచ్చారన్నారు. ఆ ఉప ఎన్నిక ఫలితాన్ని చూసి కూడా ఆ పా ర్టీ నాయకులకు ఇంకా బుద్ధి రా లేదని ఎద్దేవా చేశారు.అంతకు ముందు కంటోన్మెంట్ ఉప ఎ న్నికను కూడా కాంగ్రెస్ గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. కళ్ల ముందు కనబడుతున్న అభి వృద్ధిని వారు జీర్ణించుకోలేక పోతున్నారని,అందుకే లేని పో ని అబద్దాల ఆరోపణలతో కా లం గడపాలని చూస్తున్నారని అన్నారు. ఇంకా మూడేళ్ల లో నూ మరింత అభివృద్ధిని చూ స్తారని అన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి, బోథ్ ఇంచార్జి ఆడెగజేందర్ ల నేతృ త్వంలో సర్పంచ్ ఎన్నికలలో పార్టీ మద్దతు అభ్యర్థులు విజ యఢంకా మోగించనున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నా యకులు గిమ్మ సంతోష్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, ఎం.ఏ షకీల్, మినుకు నారాయణ రెడ్డి, దాస రి ఆశన్న, ఎల్మ రామ్ రెడ్డి, రా చర్ల శరత్, మహమ్మద్ రఫీక్, అతిక్ ఉర్ రహమాన్, అశోక్, బోనగిరి నారాయణ, గడ్డం తి రుపతి రెడ్డి, శ్రీలేఖ ,నల్వాల సుమ, గంటు బాయి తదితరు లు పాల్గొన్నారు.



# సీసీఐ ప్రైవేట్ పరం చేద్దామ నే?

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే ఆ లోచ నలను తిప్పి కొడతాం
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోకుడు ఎమ్మెల్యేగా మారారు
- మాజీ మంత్రి జోగు రామన్న ఫైర్
- సీసీఐ ని ప్రైవేట్ పరం కాని వ్వం
- భూ నిర్వాసితులతో కలిసి బి ఆర్ఎస్ పార్టీ ఆందోళన చేప డుతుంది
- సీసీఐ పరిశ్రమ ఆదిలాబాద్ ఆత్మగౌరవంతో కూడిన కల్ప వృక్షం
- స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న ప్రైవే ట్ కుట్రలను తరిమికొడతాం

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి):** స్వలాభం కోసం ఎమ్మెల్యే స్థా యిని దిగజార్చి స్థానిక ఎమ్మె ల్యే పాయల్ శంకర్ సీఎం రే వంత్ రెడ్డి తో కలిసి సీసీఐ ప రిశ్రమను ప్రైవేట్ పరం చేసే ది శగా ఆలోచనలు చేయడం బ యటపడిందని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. ప్ర జాపాలన విజయోత్సవ సభ లు అంటూ కాంగ్రెస్ పార్టీ మో సపూరిత సభలను ఏర్పాటు చేస్తా ఉంటే స్థానిక ఎమ్మెల్యే ఎంపీ సభల్లో పలుపంచుకొని, వారి స్వలాభం కోసం సీఎం రే వంత్ రెడ్డినీ జోకడం ఎంతవర కు సమంజసమని ప్రశ్నించా రు. గురువారం జిల్లా బి ఆర్ ఎ స్ పార్టీ కార్యాలయంలో పత్రిక ముఖంగా పలు విషయాలను వెల్లడించారు. సీసీఐ పరిశ్రమ పునర్ ప్రారంభం దిశగా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రులను కేటీఆర్ గారితో కలిసి భూ నిర్వాసితులతో పా టు సీసీ సాధన సమితి కమిటీ తో చేసే ప్రారంభం దిశగా విన తి పత్రాలు అందజేయడం జరి గిందన్నారు. హెచ్డి కుమార స్వా మి సైతం సాధన సమిత సీసే పరిశ్రమ ఏర్పాటు దిశగా సాను కూలంగా స్పందించారన్నారు.

అలాంటిది స్థానిక ఎమ్మెల్యే సీ సీఐ నీ ప్రైవేట్ కు అప్పచెప్పే లా పావులు కదుపుతూ, సీఎం రేవంత్ రెడ్డిని జోకుతూ అది లాబాద్ తలమానికంగా ఉన్న టువంటి సీసీఐ పరిశ్రమ. ఆది లాబాద్ ఆత్మగౌరవ ఆత్మ గౌర వాన్ని ప్రైవేట్ కు అమ్మే కుట్ర లు పన్నుతున్నారని, జోగు రా మన్న మండిపడ్డారు. సీసీఐ పరిశ్రమను ప్రైవేట్ పరం చేసే ది లేదని బి ఆర్ఎస్ పార్టీ ఆ ధ్వర్యంలో ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చ రించారు. సీఎం గాలిలో వచ్చి గాలి మాటలు మాట్లాడు తు న్నారే తప్ప స్పష్టత లేదన్నా రు. ఇంద్రవెల్లి లో యూనివర్సి టీ కి బి ఆర్ఎస్ పార్టీ తరఫున పూర్తి మద్దతిస్తున్నా మన్నారు. అలాగే యూనివర్సిటీని ఎప్పు డు మంజూరు చేస్తారు,అనేది స్పష్టత ఇవ్వకుండా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేల మధ్య చిచ్చు పెట్టారే తప్ప స్పష్టత ఇవ్వలే దు అని అన్నారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కాంగ్రెస్ విజయోత్సవ సభ ల ను నయవంచానా సభలు గా వ్యతిరేకిస్తుంటే అదే పార్టీకి చెం దిన బిజెపి ఎమ్మెల్యే పాయల శంకర్ కాంగ్రెస్ ముఖ్యమంత్రిని పొగడ్తలతో ముంచేత్తడం కాం గ్రెస్ బిజెపిల అక్రమ సంబంధం బయట పడుతుందన్నారు. ఆ దిలాబాద్ లో నెలకొన్న రైతు స మస్యలు, చనాక కొరట ప్రాజె క్టు, బోరజ్ బ్రిడ్జ్, అంతర్జాతీయ రహదారి, పెండింగ్ లో ఉన్న ని ర్మాణాలపై స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, సీఎంకు సభలో వివరిం చకపోవడం తో తీవ్ర అనుమా నాలకు దారి తీస్తుందనీ అ న్నారు. ఈ కార్యక్రమంలో పట్ట ణ అధ్యక్షులు అజయ్, మెట్టు ప్రహ్లాద్, సాజితోద్దీన్, గంద్రత్ రమేష్, సేవ్వా జగదీష్,దాసరి రమేష్, పండ్ల శ్రీనివాస్, జంగిలి ప్రశాంత్, నవాతే శ్రీనివాస్, ర ఘు, వేణు, దయానంద్, తది తరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే ది ఏ పార్టీ





- ప్రజా సమస్యలపై సిఎంతో ప్ర శ్నించాల్సిన ఎమ్మెల్యే సొంత పార్టీలా వ్యవహరించడం వి డ్డూరం
- మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలపై సీఎంతో ప్ర శ్నించాల్సింది పోయి, సొంత పార్టీ కార్యక్రమం లా నడుచు కోవడం విడ్డూరంగా ఉందని, ఇంతకీ ఆదిలాబాద్ ఎమ్మెల్యే ది ఏ పార్టీ, కాంగ్రెస్ పార్టా...? లేదా బిజెపి పార్టా అనుమానం కలుగుతోందని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. అధి కారం శాశ్వతం కాదని ప్రజల పక్షాన పోరాడటం నేర్చుకోవా లని జోగు రామన్న సూచించా రు. రాష్ట్ర బీజేపీ నేతలంతా కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శ లు చేస్తుంటే ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాత్రం ముఖ్యమంత్రిని ఎందుకు పొగుడుతున్నారని, బీజేపీ పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చనే తాను లే వనెత్తానని మాజీమంత్రి, బిఆ ర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగురామన్న అన్నారు. స్థానిక బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండించారు. హైదరాబాద్ లో ప్రత్యేకంగా కార్యాలయం ప్రా రంభించి ఢిల్లీ లో పైరవీలు చే స్తున్న విషయాన్ని ఆ పార్టీ అగ్ర నేత బీ.ఎల్ సంతోష్ శ్రేణులతో చర్చించారని, ఆ బీజేపీ ఎమ్మె ల్యే ఎవరన్న విషయం సదరు పార్టీ నేతలందరికీ తెలుసన్నా రు. తన వ్యక్తిత్వం గురించి ఆ దిలాబాద్ ప్రజలందరికీ తెలు సనీ, ఎటువంటి అవినీతి, అక్ర మాలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరి సంక్షేమం కోసమే పని చేశానని తెలిపారు. ప్రస్తుత ఎ మ్మెల్యే వ్యాపారులతో భూ ములు కొనిపించడంతో ప్రస్తు తం వారు ఇబ్బందులు పడు తున్నారని, పరిశ్రమలు స్థాపిం చి యువతకు ఉద్యోగాలు ఇ ప్పిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. సిసిఐ ని కేంద్రమే పునః ప్రరంభిస్తుద్నని గతంలో కేంద్ర మంత్రి హెచ్. డీ కుమార స్వామి స్పష్టమైన హామీ ఇ చ్చారని, ప్రస్తుతం పరిశ్రమను ప్రైవేటు పరం చేసేందుకు ఎం దుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయం లోనూ స్వంత పార్టీ కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎ మ్మెల్యే నయవంచనకు గురి చే శారని ఆరోపించారు. బీజేపీ పార్టీ కార్యాలయ నిర్మాణం లో నూ అవినీతికి పాల్పడ్డారని, క న్నతల్లి లాంటి పార్టీని మోసం చేశారని మండిపడ్డారు. రాజకీ యాల్లో వ్యక్తిగత విషయాలను ప్రస్తావనకు తీసుకురాకుండా హుందాగా ప్రవర్తించాలని హి తభోద చేశారు. ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు.



# బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి ఎఐసి సి ఇంచార్జ్ నుండి పిలుపు

**త్వరలోనే పార్టీలో, పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ భరోసా**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 6, (ప్రజా జ్యోతి):** ఏఐసిసి కార్యదర్శి,తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పి లుపుమేరకు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హైద రాబాద్ లోని వారి కార్యాల యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఏఐసీసీ నుంచి పిలుపు రావడంతో ఆ యన హుటాహుటిన బయ లు దేరి వెళ్లారు. ఈ పిలుపు మేర కు హైదరాబాద్ లోని ఆమె కా ర్యాలయంలో మీనాక్షి నట రా జన్ ను కలిశారు. ఈ సందర్భం గా జిల్లా రాజకీయాలు, అభి వృద్ధి పై పలు అంశాలపై చ ర్చించిన అనంతరం మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని ప్రజా సమస్యలపై పోరడుతూ పార్టీకోసం పనిచేస్తున్న శ్రీకాంత్ రెడ్డి కి పార్టీలో సమూచిత స్థా నం కల్పిస్తామని హామీని చ్చా రు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం మరింత కృషిచేయాలని సూ చించారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వ డం జరుగుతుందని అన్నారు.

# అంబేద్కర్ అందించిన ఎజెండాను కొనసాగించడమే నిజమైన నివాళి

**మంచిర్యాల ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** అంబేద్కర్ అందించిన సామాజిక న్యాయ ఎజెండాను కొనసాగించడమే ఆ మహనీయు డికి అందించే నిజమైన నివాళి అవుతుందని వివిధ సంఘాల నాయకులు అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటం ముందు పూలు చల్లి నివాళులు అర్పించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం మంచిర్యాల పట్టణం లోని ఫూలే భవన్ లో జరిగిన “ బహుజన సదస్సు “ లో వివిధ సంఘాల నాయకు లు పాల్గొని మాట్లడారు. అంబేద్కర్ తన జీవితాంతం వ్యతిరేకించిన మనువాదం నేడు సమాజంలో పెట్రేగి పోతున్నదని ఈ సందర్భంగా వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. బుద్ధుడు, పూలేలు అందించిన కుల నిర్మూలన పోరాట పంథాను అంబేద్కర్ కొనసాగించాడని, జాతికంతటికీ తోవ చూపిన మహనీయుడిని కొన్ని వర్గాలకు పరిమితం చేయకూడదని, బహజన ఐక్యతతో అంబేద్కర్ ఎజెండాను ముందుకు తీసుకుపోవాలని వక్తలు అన్నారు. అంబేద్కర్ నామస్మరణ చేయకూడదంటూ రాజ్యాంగ నిర్మాతను అవమానించిన పాలక వర్గాల దురహంకారాన్ని దేశభక్త పౌరులందరూ వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ల చట్టం అమలు కోసం, జనాభా ప్రాతిపదికన బీసీ, ఎస్సీ ,ఎస్టీ రిజర్వేషన్ల పెంపు కోసం రాబోయే రోజుల్లో ఉద్యమించాలని ఈ సదస్సు లో తీర్మానించారు . ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక నాయకులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, బహుజన ఐక్యవేదిక నాయకులు కామిల్ల జయరావు, సామాజిక ఉద్యమకారులు రాజసమ్ములు, మోతె రామదాసు, షబ్బీర్ పాషా, కైలాసం, అన్నం రమేష్, తాడూరి పోచన్న, తిరుమల్ రాజు, కైలాసం, వేముల అశోక్, ఆవునూరి రవి, వేముల వీరస్వామి, బుస్సా యాదగిరి, రవూఫ్, జెట్టి చరణ్ దాస్, ఆసాది చిట్టిబాబు, వివిధ దళిత బహుజన ప్రజాస్వామిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సిబ్బందితో సరి సమానంగా వి ధులు నిర్వర్తించే వ్యవస్థ హెూ మ్ గార్డ్ వ్యవస్థ

జిల్లా పోలీస్ సిబ్బందితో సరి సమానంగా విధులు నిర్వర్తిస్తున్న హెూంగార్డు సిబ్బందికి 63వ హెూంగార్డు రైజింగ్ డే శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. శనివారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు హెూంగార్డు భూమన్న పరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తూ మహిళా సిబ్బందితో కూడిన మూడు ప్లాటూన్ లతో జిల్లా హెూంగార్డు బృందం అద్భుతమైన పరేడ్ నిర్వహించి, జిల్లా ఎస్పీకి గౌరవ వందనాన్ని అందజేశా రు. నిజానికి ఈ హెూంగార్డులు స్వతంత్ర భారతదేశంలో స్వ చ్ఛంద సంస్థగా 1946 డిసెంబ ర్ 6వ తేదీన భారత ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం డి సెంబర్ 6వ తేదీని హెూంగార్డు రైజింగ్ డేలి గా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా సివిల్ పోలీసు సిబ్బందితో కానిస్టేబుల్స్ తో సరి సమానం గా విధులు నిర్వహిస్తూ తనదై న ప్రతిభ చాటుతూ, జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలలో తన వం తు పాత్ర పోషిస్తున్న హెూంగార్డు సిబ్బందికి ప్రత్యేకంగా అభినం ద నలు తెలియజేశారు. జిల్లా హెూంగార్డు సిబ్బంది ప్రతి పోలీ స్ స్టేషన్ లో, బందోబస్తు లో, కార్యాలయం లో ఉత్తమమైన ప్రతిభ కనబరిస్తూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం హెూంగార్డు సిబ్బందికి దినసరి వేతనం రూ 920 నుండి 1000 రూపాయ లకు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా జిల్లా పోలీ సు హెూంగార్డు చరిత్రలో మొట్ట మొదటిసారిగా జిల్లా హెూంగా ర్డు సిబ్బందికి ఆరోగ్య భద్రత కార్డులను అందజేయడం జరి గింది. ఈ కార్డుల ద్వారా స్థాని కంగా ఉన్న ఆదిలాబాద్ ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో ప్రతి ఆసుపత్రి నందు ఉచితంగా కన్సల్టేషన్ ఇవ్వబడుతుందని, ఇన్ పేషంట్ అయిన సిబ్బందికి టెస్టుల నందు, బిల్లు నందు రాయితీ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ సంవత్సరం నూతనంగా ప్రమాద బీమా ప్రభుత్వం ద్వారా ఐదు లక్షలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. శాలరీ ప్యాకేజీ ద్వారా ప్రైవేటు బ్యాంకు సహకారంతో రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు ఉద్యోగి మరణిస్తే 30 లక్షల వరకు భీమా సౌకర్యం కల్పించడం




జరిగిందని తెలిపారు. హెూంగార్డు సిబ్బంది ప్రమాద బీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ పథకాలు మరియు మ్యూచువల్ ఫండ్స్ లాంటి సేవింగ్స్ పథకాలలో చేరాలని సూచించారు. సిబ్బంది విధులలో చురుకుతనం కనపరచిన ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన 16 మంది హెూంగార్డ్ పోలీసు సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. విధులను ఎలాంటి గాంజాయి, గుడుంబా, లాంటి వాటిపై సమాచా రం అందించిన, ప్రమాదంలో ఉన్న వ్యక్తులను కాపాడిన సందర్భాలలో వారిని కాపాడి ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకు వస్తే నగదు రివార్డులను అందజే యడం జరుగుతుందని తెలి పారు. హెూంగార్డు సిబ్బంది ప్రతి ఒక్కరికి చలికాలంలో ఉపయోగకరంగా ఉండే ఉలెన్ జాకెట్స్, వర్షాకాలంలో వినియోగించే రైన్ కోర్సును అందజేయడం జరిగిందని తెలిపారు.రైసింగ్ డే సంద ర్భంగా సిబ్బంది నిర్వహించిన అద్భుతమైన పరేడ్ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బంది ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, విధుల పట్ల అంకి తా భావంతో పనిచేయాల ని, విధులలో నిర్లక్ష్యం పనికి రాద ని, నీతి నిజాయితీలతో విధు ల నిర్వహణ చేపట్టాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి ఎస్పి కమతం ఇంద్రవ ర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లుడి వెంక టి, టి మురళి ,ఎల్ శ్రీకాంత్ హెూంగార్డ్ ఆర్ ఐ ఎన్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు రాకేష్, గబ్బర్ సింగ్, ఆశన్న, హెూంగా ర్డు సిబ్బంది సురేందర్ తదిత రులు పాల్గొన్నారు.

# బాలికల భద్రత కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది

**మంచిర్యాల ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** బాలికల భద్రత కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మీలో ధైర్యం, అవగాహన పెంపు మా ప్రధాన లక్ష్యమని , ఏ సమస్య అయినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని షీ టీమ్ ఎస్ ఐ ఉషారాణి సూచించారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణంలోని రెవెలేషన్ పాఠశాలలో మంచిర్యాల షీ టీమ్ ఎస్ ఐ ఉషారాణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యవసర సమయం డయాల్ 100, 112, 181 మహిళా హెల్ప్ లైన్ నెంబర్లను విద్యార్థులు గుర్తుంచు కోవాలన్నారు. పాఠశాల నుంఛి ఇంటికి వెళ్లే మార్గంలో ఏదైనా అనుమానా స్పద వ్యక్తులు, వేధింపులు ఎదురైతే వెంటనే రామగుండం కమీషనరేట్ షీ టీమ్ నెంబర్ కు అయితే 6303823700, మంచిర్యాల షీ టీమ్ నెంబర్ అయితే 8712659385 కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు . సైబర్ వేధింపులపై బాధపడుతున్న బాలికలు తమ ఫిర్యాదులను పోలీసులకు



తెలియజేయాలని, అన్ని రకాల ఫిర్యాదులను గోప్యంగా స్వీకరిస్తామని చెబుతూ వారికీ భరోసా కల్పించారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్టులు అంగీకరించ కూడదని, వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షి టీమ్ ఇంచార్జి ఎస్.ఐ. ఉషారాణి ,షి టీమ్ సిబ్బంది కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుళ్లు శ్రీలత,శైలజ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ , కరస్పాండెంట్ విష్ణువర్ధన్ ,స్కూల్ టీచర్లు , 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి.డిసిపి ఎగిడి భాస్కర్

**జన్నారం,డిసెంబర్6(ప్రజాజ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని మంచిర్యాల జిల్లా డిసిపి ఎగిడి భాస్కర్ అన్నారు.శనివారం రోజున జన్నారం మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా సమస్య ఆత్మకమైన ఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్షెటిపేట సిఐ రమణమూర్తి, జన్నారం, దండేపల్లి, లక్షెటిపేట ఎస్. ఐ.లు గొల్లపెల్లి అనూష,తహిసునొద్దీన్,సిబ్బంది పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి యూనిట్ లో టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**మంచిర్యాల ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి యూనిట్ లో టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమంను శనివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు జి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి , విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్ , కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు , మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ హాజరు అయ్యారు . సబ్ కలెక్టర్ కార్యాలయము లో రెవెన్యూ, ట్రెజరీ, హాస్టల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్, వెటర్నరీ మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ల నుంచి మొత్తం 50 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నట్లు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి తెలిపారు .తదుపరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల లలో ఈ నెల డిసెంబర్ 10 లోపు సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని, జిల్లాలోని ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్న టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటదన్నారు . ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , తిరుపతి , అన్ని శాఖల ఉద్యోగులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం



మంచిర్యాల ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : విశ్రాంత బొగ్గు ఉద్యోగులకు కనీస పెన్షన్ 10 వేలు ఇవ్వాలని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చిత్రపటానికి శనివారం సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నగర్ లో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లడారు .సింగరేణి సంస్థలో మూడు నుంచి నాలుగు దశాబ్దాల పాటు పనిచేసి సంస్థ అభివృద్ధి కొరకు పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి అలాగే కోల్ ఇండియా విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 10 వేలు ఇవ్వాలని దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా చూడాలని పెద్దపెల్లి ఎం.పి గడ్డం వంశీకృష్ణ పార్లమెంటు సమావే శాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయటం పట్ల సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు . అందుకే గౌరవంగా ఎం.పి చిత్రపటానికి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలుపుతున్నా మన్నారు . ఈ సందర్భంగా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, గతంలో 1998లో కేంద్ర కార్మిక శాఖ మంత్రి కీర్తిశేషులు కాక గడ్డం వెంకటస్వామి కృషి వల్లనే సింగరేణి మరియు కోల్ ఇండియాలో మూడవ బెనిఫిట్ గా దాదాపు ఆరు లక్షల పై చిలుకు మంది బొగ్గు విశ్రాంత ఉద్యోగులు ఈ రోజున కోల్ మైన్స్ పెన్షన్ పొందుతు న్నారని అన్నారు . కోల్ మైన్స్ పెన్షన్ ఒప్పందం లో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుకూలంగా పెన్షన్ పెంచాలని ఉన్న ఒప్పందాన్ని అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు కోల్ ఇండియా యజమాన్యం కానీ అలాగే సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు కానీ ఒక పైసా కూడా పెంచిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో వేలాది మంది విశ్రాంత ఉద్యోగులకు అతి తక్కువ అనగా 350 అలాగే 500 నుంచి 1000 వంతున మాత్రమే నెల వారి పెన్షన్ పొందుతున్నారని దీంతో వారి కుటుంబాలు మనగడ ఎలా సాగుతుందో ఒకసారి కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా యజమాన్యం , సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు లు మానవత దృష్టి తో ఆలోచించాలన్నారు . గత 28 సంవత్సరాల నుంఛి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను పెంచే విధంగా తగిన చర్యలు వెంటనే తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మాజీ కేంద్ర కార్మిక శాఖ మంత్రి కీర్తిశేషులు కాక గడ్డం వెంకట స్వామి స్ఫూర్తితో పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విశ్రాంత బొగ్గు ఉద్యోగులకు కనీస పెన్షన్ 10 వేలకు పెంచి ఇవ్వాలని రెండు సార్లు పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం హర్షణీయమని, ఎంపీ చేస్తున్న పోరాటానికి సింగరేణి, కోల్ ఇండియా లోని దాదాపు ఆరు లక్షల మంది విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. విశ్రాంత బొగ్గు ఉద్యోగులు పెన్షన్ దారులు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతాలు ధన్యవాదా లన్నారు. కనీస పెన్షన్ 10 వేలు పెరిగే వరకు ఎంపీ పోరాడాలని, అయన వెన్నంటే లక్షలాదిమంది బొగ్గు విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ దారులు ఉంటారని ఈ సందర్భంగా ఎంపి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రాళ్ల బండి రాజన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య ,ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, నాయకులు గూడ రాజిరెడ్డి, గోపతి లక్ష్మణ్, చిప్పరామస్వామి, మామిడాల సత్యనారాయణ, కోట చంద్ర మౌళి, అడిచెర్ల రాజేశం, పనాస లింగయ్య, మునిమడుగుల రాజయ్య, చొప్పదండి బాబు, బ్రహ్మయ్య చారి తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఐక్యత వర్ధిలాలి అని , కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ పెంపుదల కోసం పోరాడుదామని నినాదాలు చేశారు.



# బెల్లంపల్లి యూనిట్ కు భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలి

- టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి
- సబ్ కలెక్టర్ కు వినతి పత్రం

మంచిర్యాల ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి యూనిట్ కు భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కోరారు . ఈ మేరకు సబ్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి యూనిట్ భవన నిర్మాణం కొరకు బెల్లంపల్లి లో 5 గుంటల స్థలం కేటా యించాలని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి పుప్పాల హనుమంతరావు కు శనివారం వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లాకార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు , మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, గారు టిఎన్జీవో మంచిర్యాల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి అన్ని శాఖల ఉద్యోగులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) : ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి సేవలను పొందడం ప్రతి పౌరుడి హక్కు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో శనివారం అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి. జి.మధు, ఇన్స్పెక్టర్ లు ఎం.స్వామి, ఎన్.కిరణ్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ," అంతర్జాతీయ అవినీతి నిరోధక దినోత్సవం" ను పురస్కరించుకొని ఈ నెల 3 నుంచి 9 వరకు జిల్లాలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సేవలను పొందడం ప్రతి పౌరుడు హక్కు అని, దేశ పౌరులకు పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే 1064 నంబర్ కు దయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# బీసీ నేతల ముందస్తు అరెస్టు

ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడంతో బీసీ వర్గాలపై అన్యాయం జరుగుతోందని తీవ్ర మనస్తాపానికి గురై బీసీ నాయకుడు సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలో ఉద్రిక్తతకు దారితీసింది. చారి మరణాన్ని ఖండిస్తూ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడికి బీసీ జేఏసీ పిలుపునిచ్చింది. పిలుపు నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలువురు బీసీ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ మాట్లాడుతూ, "సాయి ఈశ్వర్ చారి ఆత్మహత్య కాదు%ి% ప్రభుత్వ హత్య" అని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకపోవడం వల్లే ఈ సంఘటన జరిగిందని ఆయన ఆరోపించారు. చారి త్యాగం వృథా కాకుండా బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. "ఆత్మహత్యలతో రిజర్వేషన్లు రాకపోవచ్చు%ి% కానీ ప్రభుత్వాలపై యుద్ధం చేసి సాధించాల్సిందే" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్, నాయకులు వైరాగడే మారుతీ పటేల్, నాగోశే శంకర్, పొన్నాల నారాయణ, పురుషోత్తం బాలేష్, లోబడే లాహుకుమార్, బొట్టుపల్లి ప్రశాంత్, సిరికొండ సాయి కృష్ణ, రవికాంత్, శెండే నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రపంచ మేధావి విజ్ఞాన సూర్యుడు, భారత రాజ్యాంగ పితామహుడు న్యాయ కోవిదుడు

- ఎస్సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్
- ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 69వ వర్ధంతి

**సిసిసి ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ప్రపంచ మేధావి విజ్ఞాన సూర్యుడు, భారత రాజ్యాంగ పితామహుడు న్యాయ కోవిదుడని ఎస్సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ అన్నారు. మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు గుమ్మడి శ్రీనివాస్ ఆద్వర్యం లో సిసిసి కార్నర్ లో మంచిర్యాల ఎస్సి సంక్షేమ సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో డా. బి.ఆర్ అంబేడ్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు . ఈ కార్యక్రమానికి యూత్ జిల్లా అధ్యక్షుడు బింగి సదానందం అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ మాట్లాడుతూ, 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకుని ఆ మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించడం రుగుతుందన్నారు . ప్రపంచంలోనే గొప్ప లిఖిత రాజ్యాంగం ను ఈ దేశ పౌర సమాజానికి అందించిన మానవ హక్కుల ఉద్యమ పితామహుడు అంబేడ్కర్ అని, అయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని, రాజ్యాంగాన్ని రక్షించు కుందామని, దేశాన్ని



కాపాడుకుందామని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను కేంద్రాల్లోని మతోన్మాద నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం చూస్తుందని వారి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఆ మహనీయుడు సిద్ధాంతాలను ఆశయాలను కొనసాగించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన యుగపురుషుడని అన్నారు ఈ కార్యక్రమంలో నస్పూర్ ఏరియా అధ్యక్షులు మామిడి సారయ్య, నాయకులు కొమురయ్య, శ్యాముల్, యూత్ నాయకులు ప్రజ్వల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు .

## అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

**డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి**

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 06( ప్రజాజ్యోతి):** అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి అన్నారు. శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక సిహెచ్పి ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో విశిష్ట స్థానం సాధించిన మహోన్నత మేధావి అని తెలిపారు. బడుగు బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్



జీవితాంతం కృషి చేశారని, భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన రాజ్యాంగ రూపకర్త అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె రాజు, మున్సిపల్ మాజీ చైర్మన్ జంగం కళ, నాయకులు గాండ్ల సమ్మయ్య, శ్యామ్ గౌడ్, పలిగిరి కనకరాజు, యాకుబ్ అలీ, నక్క శ్రీను, సంఘ రవి, శనిగరపు రామన్న, రామకృష్ణ, ఎల్పుల మల్లేష్, గోళ్ళ మల్లేష్, కనుక్కుట్ల కనకయ్య, రామస్వామి, సరేష్, ఆలేటి వెంకటేష్, మహిళా నాయకురాళ్లు పుష్ప, దీప, శారదా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**తాండూరు : డిసెంబర్ 6 ప్రజాజ్యోతి:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహేబ్ భీంరావు రాంజీ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను అంబేద్కర్ సంఘం, నేతకాని సంఘం, దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రం ఐబీలో అంబేద్కర్ చిత్రపటానికి, కాసిపేటలో దాని సంఘం ఆధ్వర్యంలో, మండలంలోని పలు గ్రామాలలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి లర్పించారు. అంబేద్కర్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో



మండల కేంద్రం ఐబీలో అంబేద్కర్ చిత్రపటానికి, కాసిపేటలో నేతకాని సంఘం ఆధ్వర్యంలో, మండలంలోని పలు గ్రామాలలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దళిత నాయకులు మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు జాడి పోశం, వివిధ పార్టీల నాయకులు, తదితరులున్నారు.



## సమస్యల వలయం లోబూరుగు గూడ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల...

**చింతలమానేపల్లి:డిసెంబర్ 06,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలం లోని గూడెం గ్రామం లో బూరుగుగూడ మండలపరిషత్ ప్రాథమిక ఉంది. ఈ పాఠశాలలో వంటగది, అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల కొనసాగుతుంది. విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంటగది, ప్రహరీ గోడ లేదని, స్వాంతంత్రం వచ్చిన గూడెం గ్రామస్తుల సమస్యలు పరిస్కారం కావడం లేదని, స్థానిక నాయకులకు, ప్రజా ప్రతినిధులకు చెప్పిన పట్టించుకోవడం లేదని, దాదాపు 60మంది విద్యార్థులు ఉన్నారని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే చోటా వంటగది, అంగన్వాడీ, జీపీ ఉన్నందున, సరిపడా స్థలము లేక గదిలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు అవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు గూడెం గ్రామాన్ని సందర్శించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అంగన్వాడీ కేంద్రం, మంజూరు చేయాలని గ్రామస్తులు వేడుకొంటున్నారు.

## వందశాతం ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ టీకాలు ఇప్పించాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత

**మంచిర్యాల ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలో వందశాతం ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ టీకాలను ఇప్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత ఆదేశించారు. అరుణక్క నగర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రాన్ని శనివారం సందర్శించారు . ఉప కేంద్ర ఆరోగ్య సిబ్బందికి తగు సూచనలను, ఆదేశాలను జారీ చేశారు . సమయపాలన పాటించాలని, వంద శాతం గర్భవతుల నమోదులో ముందుండాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అసంక్రమణ వ్యాధులు గుర్తించడము, అవగాహన కలిగించడం చేయాలని తెలిపారు . అదేవిధంగా వాతావరణ మార్పులతో చాలామంది పిల్లలకు సర్ది, దగ్గు, జ్వరము వస్తున్నందున వృద్ధులు, చిన్నపిల్లలు, బాలింతలు, గర్భవతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కలిగించి కోరారు. ఈ సందర్భంగా ఉపకేంద్రంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి వ్యాక్సినేషన్ సెంటర్ లు వెళ్లినప్పుడు ఆరోజు న వేసే శిశువుల వివరాలను దగ్గర ఉంచుకోవాలని, ఆశ, అంగన్వాడి కార్యకర్తల సమన్వయంతో శిశు వులలో పిల్లలలో రక్తహీనత పౌష్టికార లోపంతో బాధపడకుండా చూడాలన్నారు . అంగన్వాడి కేంద్రంలో లభించు ఆహార పదార్థాలను అందే విధంగా చూడాలని, ముఖ్యంగా ప్రజలలో అన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాల పైన అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆడిన రాజకీయ చదరంగంలో ఈశ్వర చారి ఆత్మబలిదానం

- జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు
- అమరుడు ఈశ్వర చారికి కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు



**మంచిర్యాల ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** బిసి రిజేర్వేషన్ ల విషయం లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆడిన రాజకీయ చదరంగంలో ఈశ్వర చారి ఆత్మబలిదానం అని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల నాయకులు విమర్శించారు. బీసీలకు జరిగిన అన్యాయంపై కలత చెంది నిన్న మేడ్చల్ లో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకి పాల్పడిన ఈశ్వర చారి నిన్న గాంధీ హాస్పిటల్ లో నిన్న గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందడంపై మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి చౌరస్తాలో శనివారం రాత్రి బీసీ సంఘం నాయకులు అమరుడు ఈశ్వర చారి అంటూ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడతూ, ఈశ్వర చారి మరణం బీసీ సమాజానికే బాధాకరం అని అన్నారు. యన అమరత్వం బీసీ సమాజానికి కనువిప్పు కలగాలని, ఆయన ఆశయ సాధన కోసం రాబోయే రోజుల్లో రిజర్వేషన్ల సాధనే ధ్యేయంగా మా ఉద్యమాలు ఉంటాయని ప్రతిజ్ఞ చేశారు . కాంగ్రెస్ పార్టీ అలాగే అన్ని ప్రధాన పార్టీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆడిన రాజకీయ చదరంగంలో ఈశ్వర చారి ఆత్మబలిదానం అన్నారు . ఇక నైనా ఈ రెండు ప్రభుత్వాలు ఇప్పటికైనా కనువిప్పు కలిగించుకొని బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలు కల్పించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని అలాగే ఈశ్వర చారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు . వీరమరణం పొందిన ఈశ్వర చారి దేహాన్ని రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కావచ్చు, మంత్రులు కావచ్చు, అలాగే ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్, బిజెపి నాయకులు సందర్శించకపోవడం, మాట్లాడకపోవడం అంటే మూడు పార్టీల మధ్య ధమన నీతిని ఖండిస్తున్నామన్నారు .ఇప్పటికైనా అన్ని పార్టీలు రిజర్వేషన్ల విషయంలో తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, 42 శాతం రిజర్వేషన్ సాధనకై అన్ని పార్టీలు కట్టుబడి ఉండాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, బీసీ నాయకులు వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండోజు రమేష్, రాజన్న చారి, చంద్రగిరి చంద్రమౌళి, ధర్మాజీ మల్లేష్, కీర్తి బిక్షపతి ,కొట్టే నటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయితి ఎన్నికలకు సిద్ధం అవుతున్న ఎన్నికల సిబ్బంది

- ఎన్నికలు సజావుగా ,ప్రశాంతంగా జరగాలి
- మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్



**మంచిర్యాల ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లాలో మొదటి విడతగా జరుగనున్న నాలుగు మండలాలు అనగా దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట ల ప్రాంతాల్లో ఈనెల 11న జరిగే సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన దగ్గర నుంచి నామినేషన్ ల ప్రక్రియ , ఇతర అన్ని అంశాలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని అన్ని మండలాలోని ఎన్నికల కార్యాలయాలను సందర్శిస్తూ ఎన్నికల సిబ్బందిని అప్ర మత్తం చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా పల్లె ప్రాంతాల్లో పోలింగ్ జరిగేలా పల్లె ప్రాంతాల్లో తగు సూచనలు ఆదేశాలను జారీ చేస్తున్నారు. మొదటిది మొదటి విడతలో జరుగనున్న 4 మండలాల్లో నామినేషన్ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత మిగిలిన వాటికి ఎన్నికలు జరిగే సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సర్పంచు పదవికి జరిగే ఎన్నికల వివరాల ప్రకారం దండేపల్లి మండలంలో 31 సర్పంచ్ ఎన్నికలకు 4 గ్రామపంచాయతీ ఏకగ్రీవం అయ్యాయి. 24 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 75 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇక హాజీపూర్ మండలంలో 12 సర్పంచులకు గాను ఒక్కటి కూడా ఏకగ్రీవం కాకపోవడంతో 12 సర్పంచి పదవులకు 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జన్నారం మండలంలో 29 సర్పంచ్లకు 2 ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 27 గ్రామపంచాయతీలకు 98 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. లక్షెట్టిపేట మండలంలో 18 సర్పంచులకు ఒకటి కూడా ఏకగ్రీవం కాలేదు. దాంతో 18 గ్రామ పంచాయతీలకు ఎన్నికల జరగనుండగా 46 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం ఓవరాల్ గా 90 సర్పంచి పదవులకు 258 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా 81 గ్రామపంచాయతీలకు ఎలక్షన్లు జరగన ున్నాయి. ఇక వార్డు మెంబర్ల ప్రకారం దండేపల్లి మండలంలో 278 వార్డులు ఉండగా 103 ఏకగ్రీవం అయ్యాయి. 143 వార్డులకు ఎన్నికలు జరగనుండగా 435 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఇక హాజీపూర్ మండలంలో 106 వార్డుల గాను 22 ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 84 వార్డుల ఎన్నికలకు 219 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. జన్నారం మండలంలో 272 వార్డులకు 111 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 159 వార్డులకు 498 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నారు. ఇక లక్షెట్టిపేట మండలంలో 160 వార్డులు ఉండగా 32 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక 128 వార్డులకు ఎన్నికలకు జరుగుతుండగా 324 మంది అభ్యర్థులు ఎన్నికల రంగంలో ఉన్నారు.



# ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

**వాంకిడి, డిసెంబర్06( ప్రజాజ్యోతి ):** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ ప్రాంగణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం నీలి రంగుల జండాను సీనియర్ బౌద్ధ ఉపాసకులు, భారతీయ బౌద్ధ మహాసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే వితరణ గావించారు.అంతకు ముందు బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు క్యాండిల్స్ వెలిగించి,పూలు సర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి , ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్, హంసరాజ్,కార్యదర్శి రోషన్ ఉప్రే, ప్రతాప్,కోశాధికారి శ్రీనివాస్,సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దర్గే, రాజేశ్వర్ ఉప్రే,రామ బాయి మహిళా మండలి అధ్యక్షురాలు కోబ్రగడే గంగూబాయి,మాజీ సిడిపిఓ సరోజ, కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు,నాయకులు దుర్గం పెంటు,విఠల్, రమేష్ మనోజ్ భీమ్రావు, అన్నారావు, నూతన్ ,రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్ధంతి వేడుకలు: ఆర్.ఎం.పి వైద్యుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు.

**మందమర్రి, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలో ఆర్.ఎం.పి వైద్యులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మనోవికాస పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లను అందజేశారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం చేసిన అద్భుతమైన సేవలను ఈ సందర్భంగా వక్తలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో గాజుల శంకరయ్య, ఐల్ల లక్ష్మణ్, తిప్పని శ్రీనివాస్, ఎండి మతీన్ ఖాన్, విజయ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికలకు పోటాపోటీ

**మంచిర్యాల, (ప్రజాజ్యోతి):** ఇప్పటి వరకు రెండు విడతల నామినేషన్ ప్రక్రియ పూర్తికాగా దాఖలైన నామినేషన్లను పరిశీలిస్తే సర్పంచ్ పదవులకే అధిక ప్రాధాన్యం కనిపిస్తోంది. మొదటి విడతలో మంచిర్యాల నియోజకవర్గానికి సంబంధించి దాఖలైన నామినేషన్లలో 90 సర్పంచ్ స్థానాలకుగానూ మొత్తం 518 నామినేషన్లు దాఖలయ్యాయి. 816 వార్డు స్థానాలకు గాను 1,749 నామినేషన్‌లు దాఖలయ్యాయి. సర్పంచ్ స్థానాల్లో దాదాపు ఆరు రెట్లు అధికంగా నామినేషన్లు దాఖలుకాగా వార్డు మెంబర్లకు రెట్టింపు సంఖ్యలో మాత్రమే నామినేషన్లు రావడం గమనార్హం. రెండో విడత బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 114 సర్పంచ్ స్థానాలు ఉండగా గడువు ముగిసే సరికి సర్పంచ్ స్థానానికి 758 నామినేషన్లు దాఖలయ్యాయి. అలాగే నియోజకవర్గంలో మొత్తం 996 వార్డు మెంబర్ల స్థానాలకు గాను 2,454 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇక్కడ కూడా సర్పంచ్ స్థానానికి దాదాపు ఆరు రెట్లు అధికంగా నామినేషన్లు దాఖలు కాగా వార్డు మెంబర్ల స్థానాలకు రెట్టింపు సంఖ్యలోనే నామినేషన్లు వచ్చాయి. ఇప్పటి వరకు ముగిసిన రెండు విడతల నామినేషన్ల ప్రక్రియలో సర్పంచ్ స్థానాలకే డిమాండ్ అధికంగా కనిపిస్తోంది. మూడో విడత నామినేషన్లు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మూడో విడత కింద చెన్నూర్ నియోజకవర్గంలోని కోటపల్లి, చెన్నూరు, భీమారం, జైపూర్, మందమర్రి మండలాల్లోని 102 సర్పంచ్ స్థానాలు, 868 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఇక్కడ కూడా సర్పంచ్ స్థానాలకే అధిక పోటీ నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సర్పంచ్ స్థానాలకు పోటీపడుతున్న అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. ఇప్పటికే వారికి ప్రధాన పార్టీల ముఖ్య నాయకుల మద్దతు లభించగా ఎన్నికల్లో సత్తాచాటేందుకు అన్ని అస్త్రాలను ఉపయోగిస్తున్నారు. రిజర్వేషన్ల వారీగా గెలుపు గుర్రాలకే అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు మద్దతు తెలుపగా తమ శాయశక్తుల ప్రయత్నిస్తూ ఎన్నికల్లో గెలుపొందేందుకు అభ్యర్థులు ఉవ్విళ్లూరుతున్నారు. ఒక వేళ సర్పంచ్ ఎన్నికల్లో ఓడినా రాబోయే జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికల్లోనైన పైచేయిసాధించాలనే తపనతో అధికశాతం మంది అభ్యర్థులు ఉన్నారు. ఇందు కోసం ఇప్పటి నుంచే వారు తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. ఎలాగైనా స్థానిక ఎన్నికల్లో గెలుపొందాలనే పట్టుదలతో ఉన్న అభ్యర్థులు సర్పంచ్ కాకపోతే ఎంపీటీసీ, జడ్పీటీసీలుగానైనా ఎన్నికవ్వాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందు కోసం గ్రామాల ప్రజలను తమ వైపు ఆకర్షించేలా ప్రత్యేక కార్యాచరణ చేపడుతూ వస్తున్నారు. మొత్తంగా ఈసారి ఎన్నికలను మిస్ చేసుకోవద్దనే దృఢమైన లక్ష్యంతో అభ్యర్థులు పోటీపడుతుండడం గమనార్హం.

## హోంగార్డుల పాత్ర శాంతి భద్రతలు, ప్రజా భద్రతలలో ముఖ్యం

**మంచిర్యాల ,6,డిసెంబర్ , (ప్రజాజ్యోతి ) :** హోంగార్డుల పనితీరు బాగుందని, విధి నిర్వహణలో హోంగార్డుల త్యాగం, బలిదానాలు మరువలేనివని, ప్రశంసనీయం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో శనివారం 63వ హోంగార్డ్స్ రైసింగ్ డే వేడుకల సందర్భంగా హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్ లో హోంగార్డ్ సిబ్బంది పరేడ్ ను నిర్వహించారు . ఈ పరేడ్ కి కమాండర్ గా హోంగార్డ్ ఆర్ ఐ పెద్దన్న వ్యవహరించారు. పరేడ్ కి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథులుగా హాజరై గౌరవ వందనం స్వీకరించి తరువాత సిబ్బంది ప్రదర్శనని పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, హోంగార్డుల సేవలు ప్రశంసనీయం, పనితీరు ప్రశంస నీయమని శాంతిభద్రత లు, ట్రాఫిక్, క్రైమ్ నివారణ, కమ్యూని టీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తు అత్యవసర పరిస్థితుల్లో హోమ్ గార్డులు చూపే అంకితభావం ప్రశంసనీ యమన్నారు. జిల్లా హోమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హోంగార్డులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో పోలీస్ అధికారులతో కలిసి సీపీ పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ పరేడ్ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ , స్పెషల్ బ్రాంచ్ ఏసిపి నాగేంద్ర గౌడ్, ఏ ఆర్ ఏ సి పి ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, శేఖర్, మల్లేశం, సంపత్, ఆర్ఎస్ఐలు హోంగార్డ్ సిబ్బంది , ఏఆర్ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కాంగ్రెస్ నాయకులు ఘన నివాళి

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 6 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. టీపీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు సుగుణ ఆదేశాల మేరకు, వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ గారి రాజ్యాంగ సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, సమానత్వ భావనపై పలువురు నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని బాబాసాహెబ్ గారిని స్మరించారు. కార్యక్రమం "జై భీమ్" నినాదాలతో సాగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ పోర్ల శంకర్, కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బన్కి పేంటు. మండోకర్ మాలయ్య. జాడి సోమ, మహిళలు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు





## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి

**వాంకిడి,06 డిసెంబర్( ప్రజా జ్యోతి ):** వాంకిడి మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. టీపీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు సుగుణ ఆదేశాల మేరకు, వాంకిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ గారి రాజ్యాంగ సేవలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం, సమానత్వ భావనపై పలువురు నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని బాబాసాహెబ్ గారిని స్మరించారు. కార్యక్రమం "జై భీమ్" నినాదాలతో సాగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ పోర్ల శంకర్, కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బన్కి పేంటు. మండోకర్ మాలయ్య. జాడి సోమ, మహిళలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాంట్రాక్టర్ అసోసియేషన్ ఏర్పాటు..

**మందమర్రి, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి):** మందమర్రి సింగరేణి వ్యాప్తంగా అటవీశాఖలో పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లు తమ సమస్యల పరిష్కారం కొరకు కాంట్రాక్టర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల అటవీశాఖ కాంట్రాక్టర్లు ఏకమై సింగరేణి ఫారెస్ట్ కాంట్రాక్టర్ అసోసియేషన్ రిజి. నం 762/2025 ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాక్కాన్ సింగ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. శనివారం లోకల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి ప్రధాన సమస్యల పై చర్చించారు. ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో కూడా కాంట్రాక్టర్ లకు క్లాస్ వైజ్ రిజిస్ట్రేషన్ ఏర్పాటు చెయ్యాలని. నర్సరీ టెండర్లు పాత పద్ధతిలో పిలవడం, ఓ.బి ప్లాంటేషన్ లలో సర్వైవల్ విధానాన్ని తొలగించాలని, ట్రెంచ్ లేని బ్లాక్ ప్లాంటేషన్స్ లకు సర్వైవల్ విధానం తొలగించాలని, ఎఫ్.ఎస్.ఆర్ రేట్ లను మార్కెట్ రేట్ల కు అనుగుణంగా సవరించాలని యాజమాన్యం తక్షణమే ఫారెస్ట్ కాంట్రాక్టర్ సంఘంతో చర్చలు జరిపి ప్రధాన సమస్యలు పరిష్కరించాలని ప్రధాన కార్యదర్శి సాధినేని సదానందం డిమాండ్ చేసినారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు అన్నం రమేష్, చీఫ్ ఆర్గనైజర్ సెక్రటరీ షేక్ జాన్ ఖాన్, సెక్రటరీలు ఎం. సుధాకర్, ఎం.శ్రీనివాస్, వి.రమేష్ రావు పాల్గొన్నారు

